జోరందుకున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

కడియం గెలుపులో ప్రజలు భాగస్వాములు కావాలి

జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్

జనగామ జిల్లా,రఘునాథపల్లి, నవంబర్ 17, (వాయిస్ టుడే). స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. స్టేషన్గన్పూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ, కడియం శ్రీహరి గెలుపులో ప్రజలు భాగస్వాములు కావాలని జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కోరారు.శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి, ఎల్లారెడ్డి గూడెం గ్రామలలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గోవర్ధనగిరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ పాల్గొని మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపకు చేరాయని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రేపటి నుండి మహిళలతో ఇంటింటికి బొట్టు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల 20వ తేదీన స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటు న్నారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో గోవర్ధనగిరి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సదానందం, గ్రామ సర్పంచ్ అనిత – శ్రీనివాస్ ఉపసర్పంచ్ స్వప్న – రాజు, ముప్పిడి యాదగిరి, దొనికెల రమాదేవి, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ మడికంటి మాధవి మధు, ఉప సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ శెట్టి మాధవరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పెంతల ఎల్లారెడ్డి,గడ్డం పరశరాములు, గడ్డం మధు,బైరబోని బాలరాజు, రుక్మమ్మ,ప్రశాంత్, యాకయ్య, మహేందర్,సత్యలక్ష్మి,మానస, శోభ,లక్ష్మీ, రేణుక, అంజమ్మ పాల్గొన్నారు.

నూతన వధువులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీలొని హన్మండ్లతాండ లో డేగవాట్ శ్రీకాంత్–భూమిక వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన అభివృద్ధి ప్రధాత జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి , యువ నేత చించేడు అభిమన్యు రెడ్డి, డీసీఎంఎస్ ప్రభాకర్ రెడ్డి , జడ్పిటిసి మోహన్ నాయక్ , సర్పంచ్ శ్రీనివాస్, మంచాల కృష్ణయ్య బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కడియం శ్రీహరి గెలుపులో భాగస్వాములు కావాలి

మండల సీనియర్ నాయకులు బిర్రు మధు

జనగామ జిల్లా,రఘునాధపల్లి, నవంబర్ 17,(వాయిస్ టుడే). మండలం కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశానుసారం ఈనెల 20వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు, కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలుపించడం కోసం గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు బిర్రు మధు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలుపించడం కోసం అందరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక రాజు గౌడ్,వార్డు సభ్యుడు శతరాశి నరేష్, కడారి సురేష్, ఇమ్మడి శెట్టి రఘురామ్,రామగుండం హరీష్,పసులది మహేందర్, ద్యావరా కుమార్ పాల్గొన్నారు.

మఖ్తల్ 14వ వార్డులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

మక్తల్ నవంబర్ 17 (వాయిస్ టుడే) మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గారికి మద్దతుగా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో డోర్ టు డోర్ ప్రచారం చేసి హస్తం గుర్తుకు ఓటు వేసి వాకిటి శ్రీహరి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కల్లూరి గోవర్ధన్ ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి ప్రచారంలో 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

భద్రాచలంలో ప్రతి ఇంటికి పెద్దకొడుకు పొదెం వీరన్న...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరన్న గెలిస్తేనే భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది....

పొదెం వీరన్న ఆంధ్రలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచల ప్రాంతం అభివృద్ధి చేయమని సీఎంని అసెంబ్లీ సాక్షిగా కోరాడు.... కానీ ఆ దిశగా ఈరోజు వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు.... ఐదు పంచాయతీలు తీసుకురావడం మాట దేవుడెరుగు, ఉన్న ఒక్క పంచాయతీని మూడు ముక్కలు చేస్తూ జీవో తీసుకొచ్చారు.... ఇదేనా భద్రాచలం కి మీరు చేసే అభివృద్ధి BRS నాయకులారా....

ఈ BRS నాయకులు మాయమాటలు చెప్పే ఓట్లు అడిగితే మేము వేస్తామా.... భద్రాచల ప్రజల సమస్యలపై పట్టింపు లేని పట్టణ BRS పార్టీ మాకు వద్దు,ప్రజా సమస్యలను తీర్చగల కాంగ్రెస్ పార్టీ ముద్దు అంటున్న ప్రజలు....

ఈరోజు కాంగ్రెస్,టిడిపి,సీపీఐ, తెలంగాణ జన సమితి మిత్రపక్ష కూటమి నాయకుల నేతృత్వంలో కూనవరం రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహం దగ్గర నుంచి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. 146,147,148,149 పోలింగ్ బూత్ ఏరియలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతినగర్ ఏరియాలోని గడప,గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీ ల గురించి వివరించి.. అధికార పార్టీ ఇచ్చే కోట్ల రూపాయలకు ఆశపడి జిల్లాలో ప్రతి ఒక్క శాసనసభ్యుడు అధికార పార్టీకి అమ్ముడు పోతే..... మనం వేసిన ఓటుకి వీలివఇచ్చి, ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీర్చడానికి పొదెం వీరయ్య గారు ప్రభుత్వంతో పోరాడాడు తప్పించి వాళ్ళు ఇచ్చే కోట్ల రూపాయలకు ఏనాడు అమ్ముడుపోలేదు.

నీతిగా నిజాయితీగా నిలబడి ప్రజల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గారి ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనను గెలిపించుకోవడం ద్వారా భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని ఎన్నికల ప్రచారంలో నాయకులు ప్రజలకు వివరించారు. భద్రాచల ప్రాంతానికి డంపింగ్ యార్డ్ కూడా స్థలం లేక ఇక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.ఆంధ్రాలోకి వెళ్లిన ఆ ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ని అసెంబ్లీ సాక్షిగా ఇక్కడ శాసనసభ్యుడిగా పొదెం వీరయ్య గారు ఎన్నోమార్లు అడిగాడు.... అదే అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి ఎందుకు ప్రయత్నిస్తానని చెప్పి ఇప్పటికీ నాలుగేళ్లు అవుతుంది. వీరి స్వార్థ ప్రయోజనాల కోసం పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులను కలుస్తున్నారు కానీ,భద్రాచల ప్రాంత అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తిరిగి తీసుకువచ్చేందుకు మాత్రం వీలు నోర్లు తెరవడం లేదు, కాళ్లు కదప లేదు.

పైగా ఇక్కడి ప్రజల అభిప్రాయం కానీ, ఇక్కడి శాసనసభ్యుడి అభిప్రాయం కానీ తీసుకోకుండా, ఒకటే పంచాయతీగా ఉన్న భద్రాచలం ప్రాంతాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ అసెంబ్లీ సాక్షిగా %+ూ% ని తీసుకొచ్చారు. భద్రాచలం విషయంలో మేము చేసింది చట్టం,మేము చెప్పింది న్యాయమంటూ ఈ %దీ=ూ% నాయకుల వైఖరి ఈ నిర్ణయంతో బయటపడింది. ఇప్పటికైనా భద్రాచలం ప్రజలు ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు నడుం బిగించాలి.

భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసిన BRS నాయకులకు బుద్ధి చెప్పేందుకు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని నిలదీసి నిలబడిన పొదెం వీరయ్య గారి ఎన్నికల గుర్తు హస్తం గుర్తు పై ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి.

BRS పాలన అంతానికి తొలి అడుగు భద్రాచలం నియోజకవర్గం నుంచి వెయ్యాలని కోరుకుంటున్నామని ప్రజలకు వివరించారు.

ఈ ఎన్నికల ప్రచారంలో....

టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్,చాలా రాజారాం,ఎస్.కె అజీమ్, తాళ్లూరి చిట్టిబాబు,మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, భూక్య వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,రాగం సుధాకర్,మహిళా కాంగ్రెస్ నాయకులు బొంత రమణ,రూపా దేవి,టిడిపి మహిళా నాయకులు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకే ఓటు వేయండి

:-కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ 23వ వార్డు బ్రాహ్మణవాడ,రెడ్డి వాడ, పోచమ్మవాడలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలుపు కొరకు 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రేణుక ప్రదీప్ మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కేసీఆర్ రాక్షస పాలనలో పేద దళిత బడుగు బలహీన వర్గాల చెందిన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భర్తలు చనిపోయిన వితంతువులు, ఒంటరి మహిళలు,వికలాంగులకు అన్ని అర్హత కలిగి ఉన్నా కూడా, ఆసరా పెన్షన్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం వల్ల అద్దె ఇళ్లకు కిరాయిలు కట్టలేని దుస్థితిలో ఉంటున్నారని, సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా గృహిణులకు 2500 గ్యాస్ సిలిండర్, 500 తో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు భరోసా, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఖాళీ స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునే కొరకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం ద్వారా పేద విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డు వితంతువులకు 4000 పెన్షన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు,ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని, కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో గోపే బాబు,పట్నం వేణు,పోకల నాగరాజు,తోట మహేందర్, నువ్వుల రాజు, కర్నాల రమేష్,పోశయ్య,యాదగిరి, బాలరాజ్,మోహన్ స్వామి, బాబి ఈశ్వరయ్య,రాము పాల్గొన్నారు.

చంద్రగఢ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

జూరాల, చంద్రగఢ్, పులిమామిడి, పేట రోడ్లు బాగు చేస్తాం

ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొన్న వాకిటి శ్రీహరి.

మక్తల్ నవంబర్ 17 (వాయిస్ టుడే) మఖ్తల్ నియోజకవర్గం అమరచింత మండలంలోని చంద్రగఢ్ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గం లోని ఉట్కూర్ మండలం పులిమామిడి, అమరచింత మండలం చంద్రగఢ్ లలో మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, ప్రశాంత్ రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూరాల, పులిమామిడి, చంద్రగఢ్, నారాయణపేట రోడ్లు దారుణంగా ఉన్నాయని, పదేళ్లలో కనీసం రోడ్లు బాగుచేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే రోడ్లు బాగు చేయడంతోపాటు చంద్రగఢ్ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, వివాహానికి లక్ష రూపాయలు, పదితులాల బంగారం, రైతు భరోసా కింద 15వేలు, ఆరోగ్య శ్రీ కింద 10లక్షల వరకు వైద్యం, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ అమలు, 6 నెలల్లో మెగా డీఎస్సీ, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, జర్నలిస్టులకు ఉచిత ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇటు క్రిష్ణ, మాగనూరు మండలాల్లో కున్సి, గుడెబల్లూర్, ముడుమాల్ గ్రామాల్లో నేతలు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, కల్లూరి రవికుమార్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మీ బిడ్డ నై వస్తున్నా.. ఒక్కసారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించండి

భువనగిరి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మీ బిడ్డ నై వస్తున్నా.. ఒక్కసారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించండని, భువనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ఓ వృద్ధురాలిని అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి బిబినగర్ మండలం మక్తా ఆనంతారం,వెంకీర్యాల, పడమటి సోమారం,మాధారం తండా, రావిపహాడ్, మగ్ధుమ్ పల్లి,గొల్లగూడెం,నీలం బావి గ్రామాల్లో పర్యటించి విస్తృత ప్రచారం నిర్వహించారు.బిబినగర్ మండలంలో ఏ గడపకి వెళ్లినా నిరంతరం ప్రజా సమస్యలను తీర్చే మా అలుపెరుగని నాయకుడు పైళ్ల శేఖర్ రెడ్డికే మా మద్దతుని, మాఓట్లు కారు గుర్తుపై వేస్తామని,మూడవసారి కూడా విజయం తధ్యం వారం అంటున్నారు. అనంతరం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైల్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాను రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచి భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించానని, ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రతిని నిరుపేద బిడ్డకు అందజేశానని ఆయన అన్నారు. వృద్ధులకు విడో,వితంతు వికలాంగులకు పెన్షన్స్ సౌకర్యం, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లాంటి పథకాలను అందజేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా అభివృద్ధి పథకంలో భాగంగా రైతులకు రైతుబంధు,నిరుపేదలకు ఆపద్మందు, రైతులకు ఇతర వర్గాల కులవృత్తుల వారికి పలు రాయితీలు కల్పించి, వారిని అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, జరుగునున్న ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ కు అత్యధిక మెజార్టీ వచ్చి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అదేవిధంగా తాను భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా బరిలో ఉంటున్నానని, ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు కల్పించి, తనను ఎమ్మెల్యేగా మూడవసారి గెలిపించాలని పైల్ల శేఖర్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

సిఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్ళిన ప్రజలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 17: కరీంనగర్ జిల్లా గంగాధర లో బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభకు బోయిన్పల్లి మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. ఈనెల 30 శాసన సభా ఎన్నికల లో చొప్పదండి ఏం ఎల్ ఏ సుంకే రవి శంకర్ గెలుపుకోసం సీఎం కేసీఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు బోయినపల్లి మండలం నుండి దాదాపు 7వేల నుండి పదివేల లోపు ప్రజలుతరలి వెళ్లినట్లు ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ తెలిపారు .చొప్పదండి ఏం ఎల్ ఏ గా సుంకే రవిశంకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గుంటి శంకర్, భీమనాథుని రమేష్ బొజ్జ ప్రభాకర్, నల్లగొండ అనిల్ కుమార్, దాసరి సుధాకర్, కన్నం సాగర్, ఎడపల్లి శ్రీరాములు, వాసలశ్రీనివాస్, దూస రామాంజనేయులు, భోయిని రాజు, పెగ్గర్ల శంకరయ్య, తదితరులు ఉన్నారు.